ఘనంగా మల్లన్న ఉత్సవాలు

దేవరకద్ర : గొలుసును తెంపుతున్న దృశ్యం, చిత్రంలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

- ప్రత్యేక ఆకర్షణగా గొలుసు తెంపుడు కార్యక్రమం
- పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర, మార్చి 10 : మండలంలోని వెంకటాయపల్లిలో మైలాపురం మల్లన్న ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ప్రతి ఏడాది మహాశివరాత్రి తర్వాత వచ్చే మొదటి అమావాస్య రోజున గ్రామస్తులు రెండురోజుల పాటు జాతర నిర్వహించడం అనవాయితీగా వస్తున్నది. శనివారం అర్ధరాత్రి ఆలయంలో కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం ఉదయం ఆలయ ప్రాంగణంలో గొలుసు తెంపుడు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం ఒకరిపై ఒకరు బండారు చల్లుకుని పూనకాలు ఊగుతూ ఒగ్గు కథలతో గ్రామంలో స్వామివారిని ఊరేగించారు. ఈ సందర్భంగా చిన్నారుల అడుగుల భజన ఆకట్టుకున్నది. ఇనుముతో చేసిన గొలుసును చేతులతో అతి సులభంగా తెంపడమే ఈ జాతర ప్రత్యేకత. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ భరతమ్మ ప్రత్యేక పూజలు చేశారు.

దేవాలయ భూములను కాపాడుతా

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

కుటుంబ సభ్యులతో ఆలయంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ అర్బన్, మార్చి10: మక్తల్ పడమటి ఆంజనేయస్వామి ఆలయం భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడుతానని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం రాత్రి మక్తల్‌లోని పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే దంపతులు స్వామివారి రథోత్సవంలో పాల్గొన్నారు. అర్చకులు ఎమ్మెల్యే శ్రీహరిని ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బస్టాండ్‌లో ప్రయాణికులకు ఇబ్బందికలుగకుండా షెడ్డు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు స్వామి వారి భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో భీంరెడ్డి, వాకిటి భీమన్న, మల్లికార్జున్‌రావు, రమేశ్, నాగేందర్, బి.రవీందర్, జగదీశ్, బాబురావు, వెంకట్ రాములు, శ్రీనివాసులు, సాబెన్న, ఆలయ సిబ్బంది శ్రీనివాసులుపా ల్గొన్నారు.

బహుమతులు అందజేత

మక్తల్ టౌన్, మార్చి 10 : ఎడ్ల గిరక బండ్ల పోటీల విజేతలకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఉదయం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆత్మలింగేశ్వర యూత్ కమిటీ ఆధ్వర్యంలో రైతులను ఉత్తేజపరచడానికి ఇలాంటి పోటీలు నిర్వహించడం సంతోషకరమన్నారు. మొదటి బహుమతిగా జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలానికి చెందిన రాములుకు అర తులం బంగారం, రెండో బహుమతిగా మక్తల్ మండలం నల్లగొండకు చెందిన రాములుగౌడ్‌కు మూడు మాసాల బంగారం, మూడో బహుమతిగా మాగనూరుకు చెందిన రామాంజనేయులుకు 15తులాల వెండి, నాలుగో బహుమతిగా మక్తల్ మున్సిపాలిటీ చందాపూర్‌కు చెందిన గోవిందుల లక్ష్మణ్‌కు 10తులాల వెండి అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణారెడ్డి, కోలా వెంకటేశ్, గోపాల్‌రెడ్డి, కట్ట సురేశ్, కౌన్సిలర్ మొగులప్ప తదితరులు ఉన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

వంశీచంద్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 10 : ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన తరువాత ఆదివారం జిల్లా కేంద్రానికి వచ్చిన వంశీచంద్‌రెడ్డిని ఆయన సన్మానించి మాట్లాడారు. ఎన్నికల్లో అభ్యర్థి గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌ఆ నందగౌడ్ పాల్గొన్నారు.

'బ్రహ్మకుమారీస్' సేవలు అమోఘం

పాలమూరు, మార్చి 10 : భగవంతుని నామస్మరణ పూర్వజన్మ సుకృతమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మెట్టుగడ్డలోని ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం రాజయోగ కేంద్రంలో ఆదివారం జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నేటి యాంత్రిక జీవితంలో ప్రశాంతత ఎంతో అవసరమన్నారు. బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రపంచశాంతి కోసం చేస్తున్న సేవలు అమోఘమన్నారు. అందుకే తాను కూడా తాను పుట్టిన ఊరికి ఉపకారం చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అంతకుముందు బ్రహ్మకుమారీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బ్రహ్మకుమారీస్ ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, ఉమ్మడి జిల్లా సంచాలకులు సోదరి మహాదేవి, కౌన్సిలర్ గిరిజ, విఠల్‌రెడ్డి, నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు జగదీశ్, బ్రహ్మకుమారీస్ సభ్యులు పాల్గొన్నారు.

వాలీబాల్ విజేత.. ఇప్పటూర్

విజేతకు బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు

నవాబ్‌పేట, మార్చి 10 : మండలంలోని ఇప్పటూర్‌లో శివరాత్రి సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ టోర్నీలో ఇప్పటూర్ జట్టు విజేత గా నిలిచింది. ఫైనల్‌లో కొండాపూర్ జట్టుతో హోరాహోరీగా తలపడి ఇప్పటూర్ ప్రథమస్థానంలో నిలిచింది. ప్రథమ స్థానంలో నిలిచిన ఇప్పటూర్ జట్టుకు రూ.10వేల నగదు, ట్రోఫీ, ద్వితీయ స్థానంలో నిలిచిన కొండాపూర్ జట్టుకు రూ.5వేల నగదు, ట్రోఫీ, తృతీయ స్థానంలో నిలిచిన నవాబ్‌పేట జట్టుకు రూ.2,500 నగదు, ట్రోఫీ అందజేశారు. కార్యక్రమంలో వాలీబాల్ అ సోసియేషన్ జిల్లా కార్యనిర్వాహక కార్యద ర్శి చెన్నవీరయ్య, నాయకులు అబ్దుల్లా, నవనీతరావు, రవికిరణ్, లింగం, ప్రకాశ్, శేఖర్, కృష్ణ, ప్రవీణ్, రవి పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Hanwada Village కి చెందిన Mohammad Gouse S/o Mohammad Buran, 29 years, Occ:Business, R/o H.No.4-6/5, Hanwada Village, Hanwada Mandal, Mahabubnagar Dist., **Applicant/ Borrower,** Mohammad Khadar S/o Mohammad Buran, 26 years, Occ: Business, R/o H.No. 4-6/5, Hanwada Village Hanwada Mandal, Mahabubnagar Dist., **Co-Borrowers/ Prop. Holders** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్ - II గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్ -II వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot bearing Plot No.13, admeasuring 200.00 Sq.Yrds., out of Sy.No.770, situated at Hanwada Village Shivara of Hanwada Mandal, Mahabubnagar Dist., which is bounded as under : **East:** 12 Ft. wide road, **West:** Plot No.3, **North:** Plot No.14, **South:** 12 Ft. Road.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

LOST DOCUMENT

My client Smt. Padmamma W/o Venkatesh, R/o Mahabubnagar has lost her original link document No. 17613/2019, while traveling to go Hyderabad from Yenugunda at RTC New Bus Stand on 09-03-2024. If someone finds please inform me on my address, finders will be rewarded.

MD. SHUJATH ALI (18350) ADVOCATE
H.No.5-226/C, Bhavani Nagar, Jadcherla, Mahabubnagar, Cell: 9703232541.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-311806-AII

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

సావిత్రీబాయి ఆశయాలను కొనసాగిద్దాం

- జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య

సావిత్రీబాయి పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీ వైస్‌చైర్మన్

జడ్చర్ల టౌన్, మార్చి 10 : సావిత్రీబాయి పూలే ఆశయాలను కొనసాగించాలని జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య అన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా ఆదివారం జడ్చర్లలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ సావిత్రీబాయి దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని గుర్తు చేశారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో అవకాశం కల్పించాలని చైతన్యం తీసుకొచ్చిన ధీరురాలని కొనియాడారు. బీసీసేన, ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లత, రఘు రాంగౌడ్, ప్రశాంత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు వీరేశ్, శ్రీను, మురళి, ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షురాలు బాలమణి, రాధాకృష్ణ, బీసీసేన మండల ప్రధాన కార్యదర్శి నర్సింహులు, శేఖర్, గోపాల్ పాల్గొన్నారు.

సావిత్రీబాయికి ఘన నివాళి

మహబూబ్‌నగర్ అర్బన్, మార్చి 10 : జిల్లాకేంద్రంలోని న్యూటౌన్ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులు ఆదివారం సావిత్రీబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె చేసిన పోరాటాలను నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో ముడా మాజీ చైర్మన్ వెంకన్న, గణేశ్, శ్రీనివాసులు, నరేందర్, రాము, నవకాంత్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మన్యంకొండకు భక్తుల తాకిడి

వెంకన్న స్వామివారి దర్శనానికి క్యూలైన్లో భారులు తీరిన భక్తులు

పాలమూరు, మార్చి 10 : మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయానికి ఆదివారం భక్తుల తాకిడి నెలకొన్నది. అమవాస్య, బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా స్వామివారి దర్శనానికి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఆదివారం అమావాస్యను పురస్కరించుకొని ఆలయ ధర్మకర్త మధుసూదన్‌కుమార్ స్వామివారికి పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసరాజు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బనదేశ్వరస్వామికి పూజలు

నారాయణపేటరూరల్, మార్చి 10: జిల్లా సరిహద్దు ప్రాంతం కర్ణాటకలోని కళబెళగుందిలో వెలసిన బనదేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం అమావాస్య సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేసి, నైవేద్యం సమర్పించారు. పెద్దసంఖ్యలో స్వామివారిని దర్శించుకొన్నారు. అనంతరం అన్నదానం చేపట్టారు.

అయ్యప్ప ఆలయంలో..

నారాయణపేట టౌన్, మార్చి 10: అమావాస్యను పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని యాద్గిర్ రోడ్డులోని అయ్యప్ప ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, జల, ఫల, చందన, కుంకుమ, పుష్పాభిషేకాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మనోహర్‌గౌడ్, సుధాకర్‌గౌడ్, వెంకటయ్య, శేఖర్‌రెడ్డి, బాలరాజు, మహిళలు పాల్గొన్నారు.

గోప్లాపూర్‌లో..

భూత్పూర్, మార్చి 10 : భూత్పూర్ సమీపంలోని గోప్లాపూర్‌లో ఉన్న మల్లయ్యగుట్టపై ఆదివారం బండ్ల ఊరేగింపు నిర్వహించారు. శివరాత్రిని పురస్కరించుకొని గ్రామస్తులు బండ్ల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు, ఆటోలు, కార్లు, బైక్‌లను రంగులతో అలంకరించి ఊరేగింపుగా వెళ్లి మల్లయ్య గుట్ట చుట్టూ ప్రదక్షిణలు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామపెద్దలు సత్యనారాయణ, నారాయణ, మల్లేశ్, శ్రీశైలం, రామూనాయక్, లాలూనాయక్ తదితరులు ఉన్నారు.

రెండు ఆర్టీసీ బస్సులు ఢీ

- ముగ్గురికి స్వల్పగాయాలు

జడ్చర్ల టౌన్, మార్చి 10 : రెండు ఆర్టీసీ బస్సులు ఎదురెదురుగా ఢీకొని ముగ్గురికి స్వల్ప గాయాలైన ఘటన పట్టణంలోని బస్టాండ్ సమీపంలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. హైదరాబాద్ కుషాయిగూడ డిపోకు చెందిన బస్సు ఆదివారం జడ్చర్ల బస్టాండ్ వద్ద సర్వీస్ రోడ్డు మీదుగా కర్నూల్‌కు వెళ్తున్నది. ఈక్రమంలో అదేరూట్‌లో బెంగళూరు వెళ్తున్న హైదరాబాద్ డిపో-1కు చెందిన గరుడ బస్సు రాగా రెండు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు బస్సుల ముందుభాగాలు దెబ్బతినగా ముగ్గురికి స్వల్పగాయాలయ్యాయి. వెంటనే అంబులెన్స్‌లో క్షతగాత్రులకు చికిత్స చేశారు. అనంతరం ఇరుబస్సుల డ్రైవర్లు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

అపస్మారకస్థితిలో మహిళ

మూసాపేట(అడ్డాకుల), మార్చి 10 : అడ్డాకుల జాతీయ రహదారి నుంచి క్రషర్‌కు వెళ్లే రోడ్డు పక్కన అపస్మారక స్థితిలో పడి ఉన్న మహిళను ఆదివారం రాత్రి ఎస్సై శ్రీనివాసులు దవాఖానకు తరలించారు. ఎస్సై కథనం మేరకు క్రషర్ రోడ్డు పక్కన గుర్తుతెలియని మహిళ పడి ఉన్నట్లు స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఆమె మత్తులో ఉన్నట్లు గుర్తించి వెంటనే అంబులెన్స్‌లో దవాఖానకు తరలించారు.

విజ్ఞాన సదస్సు విజయవంతం

నారాయణపేట టౌన్, మార్చి 10: పట్టణంలోని సత్యనారాయణ స్వామి ఆలయ ఆవరణలో ఆదివారం జిల్లా గ్రామీణ వైద్య సేవకుల సంఘం ఆధ్వర్యంలో వైద్యవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పట్టణానికి చెందిన గీతా దవాఖాన వైద్యులు గీత, విశ్వనాథ్ హాజరై వివిధ రకాల వ్యాధుల లక్షణాలు, నివారణ, ప్రథమ చికిత్స విధానాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్లు వివేకానంద, వెంకటకృష్ణ, రాఘవేందర్‌గౌడ్, స్పందన, తదితరులు పాల్గొన్నారు.

వేములలో బండలాగుడు పోటీలు

మిడ్జిల్, మార్చి 10 : గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే పండుగలు ఐక్యత, అభివృద్ధికి నిదర్శనమని ఎంపీటీసీ యశోద, ఆలయ చైర్మన్ విశ్వనాథం అన్నారు. ఆదివారం మండలంలోని వేములలో ప్రజాప్రతినిధులతో కలిసి బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ప్రథమ విజేతకు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి రూ.లక్ష, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి వ్యక్తిగతంగా నగదు అందజేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అంతకుముందు ఆంజనేయ, శివపార్వతుల ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎంపీ సహా మండల ప్రజాప్రతినిధులను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. పోటీల్లో పాల్గొన్న అన్ని జతల ఎద్దుల యజమానులకు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాండు, మాజీ సర్పంచులు జంగయ్య, వీరారెడ్డి, శ్రీనివాసులు, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు

- ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ వెంకటరమణ

తాగునీటి సరఫరాపై సమీక్షిస్తున్న ఎస్‌ఈ, డీపీవో

నవాబ్‌పేట, మార్చి 10 : గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా అధికారులు ప్రత్యేక కార్యాచరణ తయారు చేయాలని ఆర్ డబ్ల్యూఎస్ ఎస్‌ఈ వెంకటరమణ ఆదేశించారు. మండలంలోని కాకర్లపహాడ్, తీగల్‌పల్లి గ్రామాల్లో నీటి సరఫరాపై జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లుతో కలిసి ఆయా జీపీ కార్యాలయాల్లో ఆదివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రత్యేక అధికారులు, నీటి సరఫరా విభాగం ఏఈలతో మాట్లాడారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్నందున, ముందే గమనించి జాగ్రత్త పడాలన్నారు. మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీలు, అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో భద్రూనాయక్, ఏఈ షమీయుల్లాఖాన్, పంచాయతీ కార్యదర్శులు నర్మద, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

పీయూలో ఫిజికల్ ఎడ్యుకేషన్ వర్క్‌షాప్

పాలమూరు, మార్చి 10 : పాలమూరు విశ్వవిద్యాలయంలో 'ఫిజికల్ ఎడ్యుకేషనల్ స్పోర్ట్స్ సైన్స్-2024 ఇటీవలి పోకడలు' అనే అంశంపై ఆదివారం వర్క్‌షాప్ నిర్వహించారు. వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర విద్యా అభివృద్ధి కోసం విశ్వవిద్యాలయంలో ఆటలకు ప్రాధాన్యం ఇచ్చేందుకు క్రీడా మౌలిక సదుపాయాల ఆధునీకరణను ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి, ప్రొ. రాజేశ్‌కుమార్, ఐఎఫ్‌పీఈఎస్‌ఎస్‌ఏ ప్రెసిడెంట్ చైమాన్, పీయూ డీన్ ఫ్యాకల్టీ విద్య, ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొ.భక్తియార్, ప్రముఖ నిపుణులు, సీఈవోలు, పీయూ ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నారాయణకు నివాళి

మూసాపేట(అడ్డాకుల), మార్చి 10 : మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీ, సింగిల్‌విండో చైర్మన్ పదవులు చేపట్టి పేదల అభివృద్ధికి కృషిచేసిన వ్యక్తి కందూరు నారాయణ అని పలువురు వక్తలు కొనియాడారు. ఆదివారం అడ్డాకుల బస్టాండ్‌లో కందూరు నారాయణ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నారాయణపేట, మార్చి 10: ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నర్సిములు, ప్రధాన కార్యదర్శి రాము డిమాండ్ చేశారు. పట్టణంలోని భగత్‌సింగ్ భవనంలో ఏర్పాటు చేసిన జీపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామాల్లో అతి తక్కువ వేతనంతో పని చేస్తున్న పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించక పోవడంతో ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే ప్రతినెలా వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు రాములు, బాలయ్య పాల్గొన్నారు.

పాఠశాలల్లో నిలిచిన రాగిజావా పంపిణీ

- రెండు నెలలుగా ఇబ్బందుల్లో పాఠశాల విద్యార్థులు
- ఉదయం అల్పాహారంగా అందించిన కేసీఆర్ ప్రభుత్వం
- అన్ని పాఠశాలల్లో పంపిణీ చేస్తున్నామన్న ఎంఈవో

మాగనూరు, మార్చి 10: ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉదయం అల్పాహారంగా కేసీఆర్ ప్రభుత్వం రాగిజావాను అందించేది. రాగిజావా పిండి సరఫరా లేకపోవడంతో రెండు నెలలుగా మండలంలోని పాఠశాలల్లో జావా పంపిణీ ని లిచిపోయింది. నెల రోజులుగా నిలిచిపోయిందని మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం తెలిపారు. ఎండాకాలంలో పిల్లలకు రాగిజావా ఇ వ్వడంతో ఎంతో ఉపయోగంగా ఉం టుందని, వెంటనే అధికారులు పిండి పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నా రు. ఈ విషయంపై సీఆర్పీలను వివరణ కోరగా రాగిజావా డిసెంబర్‌లో మాత్ర మే వచ్చిందని, జనవరి నుంచి రావడంలేదన్నారు. అలాగే ఎంఈవో వెంకటయ్యని సంప్రదించగా అన్ని పాఠశాలల్లో రాగిజావా పంపిణీ కొనసాగుతున్నదని అన్నారు. కాగా పాఠశాలల్లో రాగిజావా పంపిణీ కొనసాగేలా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం

- మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

శేషాద్రినగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న ఆనంద్‌గౌడ్

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 10 : పాలమూరును చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దుదామని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ అన్నారు. ఆదివారం మార్నింగ్ వాక్‌లో భాగంగా శేషాద్రినగర్‌లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఇంటింటికీ వెళ్లి చెత్తను రోడ్లు, డ్రైనేజీల్లో వేయొద్దని సూచించారు. తడి, పొడిచెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటోలో వేయాలన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

ఠాణాకు చేరిన టెన్త్ ప్రశ్నాపత్రాలు

ప్రశ్నాపత్రాలను పోలీస్ స్టేషన్‌లో భద్రపరుస్తున్న అధికారులు

ఊట్కూర్, మార్చి 10: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన రెండో సెట్ ప్రశ్నాపత్రాలను అధికారులు ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో భద్రపర్చారు. ఎగ్జామినేషన్ అధికారులు సురేశ్, రాజగోపాల్, రఘువీర్, సత్యనారాయణ, రాములు, రవి, దత్తురావు, భాస్కర్, వెంకట్రాములు తదితరులు పర్యవేక్షణ చేశారు.

రాయల స్ఫూర్తితో ఉద్యమిద్దాం

ఊట్కూర్, మార్చి 10: పీడిత ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ రాయల సుభాశ్ చంద్రబోస్ పోరాట స్ఫూర్తితో, కార్మికుల హక్కుల సాధనకు ఉద్యమించాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథ పార్టీ డివిజన్ కార్యదర్శి సలీం, జిల్లా నాయకుడు కిరణ్ అన్నారు. ఆదివారం బిజ్వారంలోని శ్రామిక భవనంలో చంద్రబోస్ వర్ధంతి సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 48ఏండ్లు అజ్ఞాతజీవితం గడిపి, హక్కుల కోసం ఉద్యమించిన మహనేత రాయల సుభాశ్ చంద్రబోస్ అన్నారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రామాంజనేయులు, సిద్దు, కృష్ణయ్య, రాజు పాల్గొన్నారు.

మైనార్టీ బాలికలు ఉన్నత విద్యలో రాణించాలి

ఊట్కూర్, మార్చి10: మైనార్టీ బాలికలు ఉన్నత చదువుల్లో రాణించాలని సఖి సెంటర్ సీఏ క్రాంతి, జెండర్ స్పెషలిస్ట్ నర్సింహ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వారికి ఉన్నత విద్య ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్యవివాహాలు, గృహ హింస, లైంగిక వేధింపుల వంటి సమస్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రిజ్వానబేగం ఉన్నారు.

నేడు బీఆర్‌ఎస్ సమావేశం

నర్వ, మార్చి10 : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఏనుగొండ జేజేఆర్ గార్డెన్‌లో నేడు బీఆర్‌ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన నర్వలో మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, తాజా మాజీ ఎమ్మెల్యేలు, పలువురు ముఖ్యనేతలు హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ జయరాములు, జెడ్పీటీసీ కిరణ్ ప్రకాశ్‌రెడ్డి, విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు దండు అయ్యన్న, డాక్టర్ శంకర్ ఉన్నారు.

పాలమూరులో బీసీ జనగర్జన

సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సమాజ్ నాయకులు

మహబూబ్‌నగర్ అర్బన్, మార్చి 10 : బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంఘం సూర్యారావు, జిల్లా కన్వీనర్ శ్రీనివాస్‌సాగర్ అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్‌లోని గాయత్రి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన బీసీ జనగర్జన మహాసభలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కులసంఘాల నాయకులు ప్రణీల్‌చందర్, సత్యం, శేఖర్, శివాని, శ్యాంసుందర్ ఉన్నారు.

పరీక్షల నిర్వహణకు నిధులు ఇవ్వాలి

నవాబ్‌పేట, మార్చి 10 : పదో తరగతి పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం ముందస్తుగా నిధులు విడుదల చేయాలని పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపతిసింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకాంత్, మండల అధ్యక్ష కార్యదర్శులు శ్యాంసుందర్‌రెడ్డి, నసీర్ అహ్మద్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఒక్కో కేంద్రానికి కనీసం రూ.5వేల చొప్పున విడుదల చేయాలన్నారు. ఇన్విజిలేటర్లకు కనీసం రూ.150 చెల్లించాలని కోరారు. ప్రశ్నాపత్రాల మూల్యాంకనంలో పాల్గొనే ఉపాధ్యాయులకు టీఏ, డీఏలు ఇవ్వాలన్నారు.

ఐక్యంగా ముందుకు సాగుదాం

మహబూబ్‌నగర్, మార్చి 10 : డబుల్‌బెడ్రూం అభివృద్ధి ఐక్యత కమిటీని దివిటిపల్లిలో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సురేందర్‌రెడ్డితోపాటు పలువురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సమస్యపై ఐక్యంగా ముందుకు సాగుదామని, ఎవరికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా కలసిమెలసి సమస్యను పరిష్కరించుకుందామన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకే పోలీసు కవాతు

కోస్గి, మార్చి 10 : శాంతిభద్రతల పరిరక్షణ కోసమే పోలీసు కవాతు నిర్వహించామని కోస్గి ఎస్సై శేఖర్ గౌడ్ తెలిపారు. ఆదివారం గుండుమాల్, బలభద్రయపల్లి, బోగారం గ్రామాల్లో కేంద్ర సాయుధ, పోలీసు బలగాలు కవాతు నిర్వహించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలకు భరోసా కల్పించేందుకు ఉద్దేశించినదే ఈ కార్యక్రమం అని తెలిపారు.

బీఆర్‌ఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

మాగనూరు, మార్చి 10: మహబూబ్‌నగర్‌లో బీఆర్‌ఎస్ పార్లమెంట్ సన్నాహక సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఎల్లారెడ్డి ఆదివారం ప్రకటనలో కోరారు. సోమవారం ఏనుగొండ జేజేఆర్ గార్డెన్‌లో నిర్వహించే కార్యక్రమానికి మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అభిమానులు తరలిరావాలని పేర్కొన్నారు.